పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

• హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి, ఫిబ్రవరి 4: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్, వరంగల్ ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో ఆదివారం బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వొడితల సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మామిడి అంజయ్య, సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు జంగ వెంకటరమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, నాయకులు రామోజు కృష్ణమాచారి, పెనుకుల తిరుపతి, రాజేశ్వర్ రెడ్డి, కత్తుల రమేశ్, మిట్టపల్లి మల్లేశం, సన్నీల్ల వెంకటేశం, కల్వల సంపత్ రెడ్డి, నాగెల్లి రాజిరెడ్డి, శ్యామకూర సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 4: అసెంబ్లీలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 6న నగరంలోని ప్రతిమ కాన్ఫరెన్స్‌హాల్‌లో బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరు కానున్నారని తెలిపారు. సమావేశానికి బీసీ కుల సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఫ్రంట్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జాడి శ్రీనివాస్, బాలసంకుల అనంతరావు, రాజేశ్వరిగౌడ్, శ్రీరాముల రమేశ్, తుల భాస్కర్‌రావు, జయంత్, రత్నాకర్, సంతోష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

• మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, ఫిబ్రవరి 4: అల్గునూర్‌లోని లక్ష్మీనరసింహ కన్వెన్షన్‌హాల్‌లో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగుర వేయడానికి బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి నయాపైసా కూడా తేలేదన్నారు. గతంలో వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 5 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. వినోద్‌కుమార్ లాంటి మేధావిని గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు తీసుకువస్తాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆచరణకు అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. సమావేశానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, నాయకులు రొడ్డ పృథ్వీరాజ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి, కొత్తకొండ నాగయ్య, దండు రాములు, ఇస్కుల్ల ఆంజనేయులు, కడారి ప్రభాకర్, గంగుల రవి పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

అల్గునూర్‌లోని లక్ష్మీనరసింహ కన్వెన్షన్ హాల్‌లో సమావేశ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరిశీలించారు. నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 4: నగరంలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన టేబుల్ క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 4: వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ ఉప కులాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశంమోచి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎస్సీ ఉపకులాల కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ద్వారా ఇచ్చేలా ఉత్తర్వులు ఇప్పించాలని మంత్రికి విన్నవించారు.

గడ్డి మందు కొట్టి.. అస్వస్థతకు గురై..

• చికిత్సపొందుతూ యువకుడు మృతి

అనిల్(ఫైల్)

వీణవంక, ఫిబ్రవరి 4: కూరగాయల తోటకు గడ్డి మందు కొట్టి అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన బొంతుపల్లిలో చోటు చేసుకుంది. ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చొప్పరి అనిల్ (21) గత నెల 25న, అదే గ్రామానికి చెందిన రైతు జున్నుతుల ఇంద్రారెడ్డి కూరగాయల తోటకు గడ్డిమందు కొట్టడానికి కూలీ పనులకు వెళ్లాడు. అదే రోజు రాత్రి భోజనం చేసి పడుకున్నాక వాంతులు చేసుకోగా.. గ్రామంలోని ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించి, జమ్మికుంటలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి ఈ నెల 3న హైదరాబాద్‌లోని అపోలో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. శనివారం రాత్రి చికిత్సపొందుతూ అనిల్ మృతి చెందాడు. కాగా అనిల్ గడ్డిమందు పిచికారీ చేస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో వాసన ముక్కు ద్వారా లోనికి చేరి మృతిచెందాడని అతడి అన్నయ్య రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్‌రావు

ఒత్తిడిని జయిస్తే విజయం మీదే

జమ్మికుంట, ఫిబ్రవరి 4: చదువులో ఒత్తిడిని జయిస్తే విజయం మీదేనని, మీకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని ప్రొఫెసర్, ప్రముఖ సైకాలజిస్టు రేగల్ల రవికాంత్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే చదువొక్కటే సరిపోదని, విద్యతో పాటూ సంస్కారం కూడా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంటలోని ఓగార్డెన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రొఫెసర్, సైకాలజిస్టు రవికాంత్‌తో మోటివేషన్(ప్రేరణ)కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్మా మండలాధ్యక్షుడు డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు అధ్యక్షత వహించగా, రవికాంత్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అవలంభిస్తూ ఆధునిక జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఇక్కడ కరీంనగర్ రెసోనన్స్ జూనియర్ కాలేజీ చైర్మన్ అంజిరెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరెం సంజీవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, జమ్మికుంట ఎంఈవో శ్రీనివాస్ జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలల చైర్మన్లు, కరస్పాండెంట్లు అవిర్నేని సుధాకర్‌రావు, బెన్ని, రఘుపతిరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, సునీల్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఉత్తమ రైతుగా మోటం విష్ణుమూర్తి

వీణవంక, ఫిబ్రవరి 4: మండల కేంద్రానికి చెందిన మోటం విష్ణుమూర్తి సర్ సీవీ రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ) రుద్రాక్ష వైభవం ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. 23 ఏండ్లుగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధిస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మోటం విష్ణుమూర్తికి ఆదివారం తిరుపతిలో అవార్డును ప్రదానం చేశారు. సీవీ రామన్ అకాడమీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వర్లు రైతు విష్ణుమూర్తికి బంగారు కడియం, కిరీటం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు.

వంద పడకల దవాఖాన ఘనత కేసీఆర్‌దే

మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

చొప్పదండి, ఫిబ్రవరి 4: చొప్పదండిలో వంద పడకల దవాఖానను మంజూరు చేసిన ఘనత తెలంగాణ తొలి సీం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో చొప్పదండి కి 100 పడకల దవాఖాన కావాలని కోరగా రూ. 37.50 కోట్లు మంజూ రు చేస్తూ అందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం జారీ చేసినట్లు తెలిపారు. 100 పడకల దవాఖాన మంజూరు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాలలో వసతులు కల్పిస్తాం

గంగాధర, ఫిబ్రవరి 4: గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు సొంత ఖర్చుతో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తుండగా, ఎమ్మెల్యే తన వంతుగా ఆదివారం ప్రిన్సిపాల్ ప్రమీలకు రూ.30 వేలు అందజేశారు. కాగా, ఎమ్మెల్యేను అధ్యాపకులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రాధాన్యమివ్వాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 4: శారీరక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, రాజభాస్కర్, ప్రతినిధులు ఉన్నారు.

దేశాభివృద్ధి కోసం బీజేపీ శ్రమిస్తున్నది

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్

విద్యానగర్, ఫిబ్రవరి 4: కేంద్ర ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం పదేళ్లుగా ఎంతో శ్రమిస్తున్నదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్ అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి ప్రభు త్వం రావడం బాధాకరమన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ దోచుకునే పనిలో ఉందన్నారు. రాహుల్ యాత్ర కోసం టీఎస్ రిజిస్ట్రేషన్ పేరిట కోట్ల విలువ చేసే లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారని ఆరోపించారు. కాగా, అంతకుముందు ఆయనకు ఎంపీ బండి సంజయ్ ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు రెజ్లర్ల ఎంపిక పోటీలు

కొత్తపల్లి, ఫిబ్రవరి 4: కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఈనెల 6న రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో (అండర్–15, 20) పాల్గొనే రెజ్లర్లను ఎంపిక చేయనున్నట్లు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రమేశ్‌రెడ్డి, మహ్మద్ కరీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్‌తో ప్రాంతీయ క్రీడా పాఠశాలలో హాజరుకావాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 83099 01313లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

కొత్తపలి, ఫిబ్రవరి 4: చొప్పదండిలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న బాలుర జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 83284 76506లో సంప్రదించాలని సూచించారు.

సిద్ధార్థ పాఠశాలలో అకాడమిక్ ఎక్స్‌పో

ప్రదర్శనను తిలకిస్తున్న సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత శ్రీపాల్‌రెడ్డి

చొప్పదండి, ఫిబ్రవరి 4: పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన అకాడమిక్ ఎక్స్‌పో ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రదర్శనను విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కో–ఆర్డినేటర్ పాల్గొన్నారు.

ముగిసిన అన్యువల్ మొబిలైజేషన్ శిక్షణ

రాంనగర్, ఫిబ్రవరి 4: కమిషనరేట్ పరిధిలోని సాయుధ బలగాలకు నిర్వహించిన అన్యువల్ మొబిలైజేషన్ శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా సీపీ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, శిక్షణలో ఆర్మ్‌డ్ ఫోర్స్‌కి సంబంధించిన బేసిక్ ట్రైనింగ్‌లో నేర్పించే అంశాలన్నిటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కాగా, జిల్లాలో 22 మందికి రాష్ట్ర సేవా పతకం, ముగ్గురికి ఉత్కృష్ట సేవా పతకం, ఇద్దరికి అతి ఉత్కృష్ట సేవా పతకాలు రాగా, సీపీ ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీసీపీలు రాజు, లక్ష్మీనారాయణ, ఏసీపీలు నరేందర్, కరుణాకర్ రావు, జీవన్ రెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4: నగరంలోని గాయత్రీనగర్ రోడ్ నంబర్–4 పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హనుమాండ్ల శ్రీనివాస్, గౌరవాధ్యక్షులుగా లెక్కల స్వప్న–వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా దెంచనోజు బ్రహ్మాచారి, కోశాధికారిగా సుల్తాన్ కనకయ్య, ఉపాధ్యక్షులుగా గొట్టిముక్కుల కృష్ణ ప్రసాద్, తంగళ్లపల్లి ఐలయ్య, గుండి సంపత్, గౌరవ సలహాదారులుగా గొట్టిముక్కుల అశోక్ ప్రసాద్, కారడ్ల అంజిరెడ్డి, రాపాక విజయేందర్ రెడ్డి, కోరుకంటి శ్రీనివాసరావు, జహంగీర్, కార్యదర్శులుగా కందుకూరి రమేశ్, మేక గంగాధర్, సిలగాని సంతోష్ కుమార్, ఆర్గనైజర్లుగా అంతగిరి శ్రీనివాస్, తంగళ్లపల్లి దేవేందర్, బండారి కోటేశ్వర్, కాలువ మహేందర్‌ను ఎన్నుకున్నారు.

నియామకం

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 4: భారత జాగృతి కరీంనగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన పూసాల పవన్ నియమితులైనట్లు జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ తెలిపారు. కాగా, తనను నియమించిన భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీన్‌ఆచారి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్, రాష్ట్ర కార్యదర్శి బాలసంకుల అనంతరావు, జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్, నాయకులు ఎంఏ రజీ, గందె కల్పన, సత్తు సంతోశ్, ఉయ్యాల విష్ణువర్ధన్‌కు, పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

పంట పొలాల పరిశీలన

గన్నేరువరం, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని వరి పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ గోనే నాయక్, డాక్టర్ బలరాం, డాక్టర్ వెంకటేశ్వర రావు పరిశీలించారు. నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయం

• మేయర్ యాదగిరి సునీల్ రావు

విద్యానగర్, ఫిబ్రవరి 4: కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయమని మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. నగరంలోని 52వ డివిజన్‌లో కార్పొరేటర్ అఖిల్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఆదివారం ముకరంపురలోని కేకే హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, నగరంలో మెడికవర్ దవాఖాన యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వివిధ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. కాగా, వైద్య శిబిరంలో సుమారు 300 మందికి వివిధ పరీక్షలు చేసి మందులు అందజేశారు. దవాఖాన హెడ్ గుర్రం కిరణ్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, డివిజన్ ప్రెసిడెంట్ అజీముల్లా ఖాన్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు విజయవంతం చేయాలి

వీణవంక, ఫిబ్రవరి 4: మహా గణపతి, పార్వతీ దేవి సమేత మహా లింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు విజయవంతం చేయాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు వాల బాలకిషన్‌రావు కోరారు. చల్లూరులో ఈ నెల 16న ప్రారంభమయ్యే ప్రతిష్ఠాపనోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నారాయణ, జ్యోతి–రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెద్ది మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

డీడీఎన్ అర్చకులు తరలి రావాలి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 4: కరీంనగర్‌లోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను తన కార్యాలయం వద్ద కలిసేందుకు ధూప దీప నైవేద్య అర్చకులు సోమవారం తరలి రావాలని డీడీఎన్ హుజూరాబాద్ మండలాధ్యక్షుడు బస్మాని శంకరయ్య, ప్రధాన కార్యదర్శి కాయకంటి రాజేశ్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మొదటి సీఎం కేసీఆర్ అర్చకులను అన్ని విధాలుగా ఆదుకున్నారని, ఆ విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదుకొని అండగా ఉండాలని వారు పేర్కొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి, ఫిబ్రవరి 4: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న చేపట్టే సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆదివారం చొప్పదండిలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి, కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సాంబ, లక్ష్మయ్య, శంకర్, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు ఆర్థిక చేయూత

రామడుగు(చొప్పదండి), ఫిబ్రవరి 4: వెంకట్రావుపల్లెకు చెందిన అనాథ చిన్నారులు అక్షర, కృషితకు గోపాల్‌రావుపేట్‌కు చెందిన శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆదివారం రూ.7500 అందజేశారు. చిన్నారులకు ఆర్థిక సాయం చేసే దాతలు సెల్ నంబర్ 98492 62491కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపించాలని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కోరారు.

ఆర్థిక సాయం

గంగాధర, ఫిబ్రవరి 4: కొండాయపల్లి గ్రామానికి చెందిన ఇడుగునూరి జమున తన కూతురు అంజలిని చదివించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది. విషయం తెలుసుకున్న దుబాయ్ శ్రీరాం వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆదివారం రూ.15 వేలు మాఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్–పద్మ అందజేశారు.

పారాయణ ప్రయుక్తమైనది సుందరకాండ

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4: వాల్మీకి రామాయణంలో ఐదో కాండం సుందర కాండ ప్రశస్తమైనదని, పారాయణ ప్రయుక్తమైనదని ప్రముఖ సాహితీవేత్త, హైకోర్టు న్యాయవాది నారుమంచి వెంకట అనంత కృష్ణ పేర్కొన్నారు. నగరంలో ఫిల్మ్ భవన్‌లో ఆదివారం భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సాహితీ సభలో పెండ్యాల కిషన్‌శర్మ రచించిన 'సుందరకాండం పద్యకావ్యం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్‌రావు, ముద్దు రాజయ్య, గండ్ర లక్ష్మణ్‌రావు, గంప ఉమాపతి, దామరకుంట శంకరయ్య, వెల్ముల కృష్ణారావు, శేషం వేణుగోపాలశర్మ, సముద్రాల లక్ష్మణాచార్యులు, కొనకటి బాలకిషన్, చెన్నమనేని ప్రేమసాగర్‌రావు, రవీందర్, నగునూరి రాజన్న, రాము ఇటిక్యాల, తంగెడ నవనీత రావు, రాపర్తి వెంకటేశ్వర్లు, మఠం సాంబమూర్తి, ఖండెరావు నర్సింగరావు, గంగుల శ్రీకర్, కుమార్ పాల్గొన్నారు.


దుబ్బ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ఫిబ్రవరి 4: మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లికార్జున స్వామిని ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు చైర్మన్ కుటుంబసభ్యులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆశీర్వచనాలు చేశారు. ఇక్కడ పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడిగా అంకూస్

శంకరపట్నం, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సంఘ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడిగా దేవునూరి అంకూస్, ఫోరం గౌరవాధ్యక్షుడిగా చెరుకు వెంకటేశం గౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ కుమారస్వామి, ఉద్యమకారులు తిరుపతి, రాచమల్ల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, వొడ్నాల శ్రీనివాస్, అలువాల కోటి, పచ్చిమట్ల సుధాకర్, వీరస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆత్మీయ సత్కారం

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 4: మొగిలిపాలెంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను సత్కరించారు. అనంతరం సర్పంచ్ మోరపల్లి సుస్మిత–రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. అలాగే, తిమ్మాపూర్‌లోని ఆర్ఎంపీ, పీఎంపీ భవనంలో గ్రామీణ వైద్యులు ఎమ్మెల్యేను సన్మానించి, తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు ఎస్ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, ఎలుకపల్లి సంపత్, రవి, రమేశ్, తిరుపతి, లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కళాకారుడికి ప్రతిభా పురస్కార్

గంగాధర, ఫిబ్రవరి 4: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ (మంచిర్యాల) ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన సముద్రాల ప్రభాకర్ శిల్పి, ఆర్ట్స్ కళలో చేసిన సేవలకు గానూ ఔట్ స్టాండింగ్ విశిష్ట ప్రతిభా పురస్కార్ అవార్డును సంస్థ అధ్యక్షుడు అరముల్ల రాజు అందజేశారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 4: యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ (హైదరాబాద్), విశ్వ కర్మ ఫౌండేషన్ (వరంగల్) సంయుక్త ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం ఎరడపల్లి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు కట్ట వేణుగోపాలా చారికి 'తెలుగు వెలుగు మహానంది' పుస్కారం అందజేశారు. వేణుగోపాలా చారికి పీఆర్టీయూ నాయకులు గోనె శ్రీనివాస్, అట్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 4: నల్లగొండ, రేణికుంట, నుస్తులాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

డీఎస్‌యూ మండల కన్వీనర్‌గా అనిల్

చిగురుమామిడి, ఫిబ్రవరి 4: డీఎస్‌యూ (ధర్మ స్టూడెంట్ యూనియన్) మండల కన్వీనర్‌గా బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మాతంగి అనిల్, కో–కన్వీనర్‌గా కొంకట హరీశ్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర కో–కన్వీనర్ దాసారపు సదానందం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాతంగి అనిల్, కొంకట హరీశ్ మాట్లాడుతూ, తమను నియమించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

• అ'పూర్వ' సమ్మేళనం


మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1976–77 పదో తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అందరూ కలిసి ఆడిపాడి సందడి చేశారు. గురువులను ఘనంగా సన్మానించి, ఆశీర్వాదం తీసుకున్నారు. – వీణవంక, ఫిబ్రవరి 4

మండలంలోని కన్నాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2008–09 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి మధురస్మృతులను నెమరువేసుకున్నారు. జ్ఞాపికలతో ఉపాధ్యాయులను సన్మానించారు. – శంకరపట్నం, ఫిబ్రవరి 4

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194